మహనీయుడు పొట్టిశ్రీరాములు

విశాలాంధ్ర-బద్వేల్ : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహా పురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని బద్వేల్ తాలూకా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా విశ్రాంత ఉద్యోగ సంఘం కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం కోసం తన ప్రాణాలు సైతం ప్రాణంగా పెట్టి రాష్ట్ర అవతరణ కోసం కృషి చేసిన మహనీయులలో శ్రీరాములు ఒకరిని ఆయన త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి బ్రహ్మయ్య, అసోసియేషన్ అధ్యక్షులు గంజికుంట పుల్లయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి పిచ్చయ్య, ఉపాధ్యక్షులు ప్రసాద్, రామ సుబ్బారెడ్డి, శ్రీరాములు, నరసరాజు, సుబ్బరాయుడు, శ్రీనివాసులరెడ్డి, గురుస్వామి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగానికి అరకొర నిధులే

విశాలాంధ్ర-అట్లూరు : 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి 10.6% నిధులు కేటాయించిందని, గత సంవత్సరంతో పోల్చితే 0.2% తక్కువ నిధులు కేటాయించడం ద్వారా, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ఏ మాత్రం ఉపయోగ పడవని యుటిఎఫ్ అధ్యక్షులు మాదన విజయ కుమార్ విమర్శించారు. గురువారం సాయంత్రం బద్వేల్ లోని స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ విద్యారంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల విద్యార్థుల సంఖ్య పెరిగిందని గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం, గత బడ్జెట్ తో పోల్చితే అమ్మఒడికి ఒక్క రూపాయి కూడా అదనపు కేటాయింపులు చేయకుండా 6500 కోట్లతోనే సరిపెట్టిందని తెలిపారు. నాడు-నేడు తో వేలాది తరగతి గదులు నిర్మిస్తామని చెబుతున్నా, గత సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా 3500కోట్లు మాత్రమే కేటాయించడం ద్వారా అదనపు తరగతి గదులు పూర్తి అవుతాయా ? అనే అనుమానం కలుగుతున్నదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కొఠారి కమిషన్ చెప్పినట్లు విద్యారంగానికి బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని, విద్య మొత్తాన్ని ప్రభుత్వం నిర్వహించే బాధ్యత తీసుకోవాలని కోరారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర-వేంపల్లె: రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని యని ఏపి డియస్సి కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఎన్నికల మేనిఫెస్టో 2019 నందు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న కాంట్రా క్టు ఉద్యోగులను అర్హత సర్వీసెస్ పరిగణనలోకి తీసుకొని వీలైనంత ఎక్కువ మందిని రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీని మరిచారా? లేక పోతే నమ్మకం పెట్టుకుని ఉన్న డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులను మోసం చేయాలని చూస్తున్నార అనిప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ లతో పోల్చి సమానంగా చూడాలని ఆనాడు చెప్పింది చాలక , ఇంకా అదే మాటలను పదేపదే పునరుద్ఘాటిస్తూనే ఉన్నారని, అయితే రెగ్యులర్ చేయకుండా కాలయాపన చేయవద్దని ఆయన డిమాండ్ చేశారు.కాంట్రాక్టు ఉద్యోగు లు మీ మాట మీద నమ్మకంతోనే రెగ్యులర్ కాకుండానే రిటైర్మెంట్ కావడం, ఏకంగా మరణించడం, ఎటువంటి ఆర్థిక ప్రయోజనాలు పొందకుండా అన్నివిధాలా మోసం చేయడం రివాజుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్ని అర్హతలు ఉన్న డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలో నిషేదిత ప్లాస్టిక్ వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని శానిటరీ ఇన్స్పెక్టరు మురళీధర్ హెచ్చరించారు. మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఆయన నిషేదిత ప్లాస్టిక్ నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా గురువా రం సలు హొటళ్లను తనిఖీ చేశారు. ఇందులో సంతోష్ హొటల్‌లో తనిఖీ చేయగా నిషేదిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని అందుకు సదరు హొటల్ నిర్వాహకుడికి రెండు వేల రూపాలయ జరిమానా విధించారు. పులివెందదుల పట్టణ ప్రాంతంలో నిషేదిత ప్లాస్టిక్ కవర్ల క్రయ, విక్రయాలు సాగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మరోమారు హెచ్చరించారు. ఆయన వెంట సచివాలయ శానటరీ సెక్రటరీలు ఉన్నారు.

పరీక్ష సామాగ్రిని అందజేయడం అభినందనీయం

విశాలాంధ్ర-పులివెందుల: పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు నాగమణి అన్నారు. లింగాల మండలం కోమన్నూతల జెడ్పీ ఉన్నత పాఠశాలలో కెనడాకు చెందిన ఓటీఎఫ్ ఆర్గనైజేషన్ వారి సహకారంలో స్నేహితఅమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో అందజేసిన సామాగ్రిని గురువారం ఆమె చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్బగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుండి 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం గొప్పవిషయమన్నారు. ఇలాంటి సామాగ్రిని ఇవ్వడం వల్ల విద్యార్థి మానసిక దృఢత్వంతో రెట్టింపు ఉత్సాహం కలగడంతో పాటు పరీక్షలు రాసేందుకు తోడ్పడుతాయన్నారు. ఈ సందర్భంగా ఓ టి ఎఫ్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సేవాసమితి మండల కో ఆర్డినేటర్ మస్తాన్ బాషా, సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి తనిఖీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ప్రభుత్వాసుపత్రిని గురువాకం కాయకల్ప బృందం సభ్యులు తనిఖీ చేశారు. ప్రొఫెసర్ ప్రశాంత్ నేతృత్వంలో వారు కాన్పుల వార్డు, ల్యాబ్ తదితర వాటిని పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే సేవల గురించి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని వారు వైద్యసిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యులు వినోద్, రమేష్, నవీన్, హిమబిందు, పాల్గొన్నారు.

ఎర్రమట్టి దందా..!

నెవ్వెరబోయిన ఓ ప్రజాప్రతినిధి- జరిమానాలతో ప్రయోజనం నాస్తి

న్యాయస్థానం ద్వారా కఠిన చర్యలే అనివార్యం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని కదిరివారిపల్లె-నిడిజువ్వి గ్రామాల మధ్య గల భూముల నుండి ఎర్రమట్టి రవాణా దందా కొనసాగుతూనే ఉంది. గనులు భూగర్భ, రెవెన్యూశాఖల అనుమతులు లేకుండానే రాత్రి సమయాల్లో ఓ వ్యక్తి యంత్రాల సాయంతో ట్రాక్టర్ల ద్వారా యర్రగుంట్ల, చిలమకూరు వంటి ప్రాంతాలకు మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం. ప్రైవేటు భూముల నుండి కూడా మట్టిని తవ్వాలన్నా ప్రభుత్వ శాఖల అనుమతులు తప్పనిసరి. అయితే సదరు వ్యక్తి ఎలాంటి అనుమతులు పొందకుండా ఈ దందాను కొనసాగిస్తున్నట్లు సమీప గ్రామాల ప్రజలు గుర్తుచేస్తున్నారు. తాజాగా సదరు వ్యక్తి ఏకంగా తన సొంత వాహనాలతో పాటు మరికొన్ని వాహనాలను బాడుగకు రప్పించి రాత్రికి రాత్రే ఇతర ప్రాంతాలకు ఎర్రమట్టిని (గ్రావెల్) చేరవేస్తున్న దృశ్యం కనిపిస్తుంది. పనిలో పనిగా ఇతడు ఓ ప్రజాప్రతినిధి తాజాగా కొనుగోలు చేసిన భూమిలో సైతం ఎర్రమట్టి తవ్వకానికి తెరలేపడంతో ఆశ్చర్యపోవడం ఆ ప్రజాప్రతినిధి వంతైంది. సదరు ప్రజాప్రతినిధి ఇటీవలే సుమారు రూ.88లక్షలతో 11 ఎకరాల పొలాన్ని కొనుగోలు చేసినట్లు సమాచారం. తన ప్రమేయం లేకుండానే తాను కొనుగోలు చేసిన భూమిలో ఎర్రమట్టి తవ్వకం జరగడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు తెలిసింది. భూమిని ప్రజాప్రతినిధికి విక్రయించిన వ్యక్తి పోలీసు శాఖకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో అసలు ట్విస్టు ఏమిటంటే ఎర్రమట్టి రవాణా చేస్తున్న వ్యక్తి సదరు పొలం ఎవరిదైంది బోధపడకపోవడం ప్రభుత్వ భూమి అని భావించడం కొసమెరుపు. అక్రమ తోలకందారుడిని ఎవరైనా ప్రశ్నిస్తే తనకు అధికార పార్టీ నేతల అండదండలు ఉన్నాయని చెప్పుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వారి అనుమతులతోనే తాను ఎర్రమట్టి రవాణా చేయగలుగుతున్నానని చెబుతుండడాన్ని బట్టి ఈ ప్రాంతంలో ఖనిజ సంపద దోపిడీ వ్యవహారాన్ని అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ ఆయా ప్రభుత్వ శాఖల కళ్లు గప్పి ఈ వ్యవహారాలు తెరచాటున కొనసాగిస్తుండడం గమనార్హం. సదరు వ్యక్తి అక్రమ రవాణానే ప్రధాన వృత్తిగా స్వీకరించి తన మనుగడ కొనసాగిస్తూ రూ.లక్షలు ఆర్జించడం బహిరంగ రహస్యమే. అడపాదడపా రెవెన్యూ, పోలీసుశాఖల అధికారులు జరిమానాలు విధిస్తున్నప్పటికీ ఫలితం లేకపోగా రాత్రి సమయాలను రవాణాకు అనుకూలంగా మార్చుకొని తన దందాను కొనసాగిస్తుండడం విశేషం. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళికతో ఖనిజ సంపద అక్రమ రవాణాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. కేవలం జరిమానాలతో సరిపుచ్చకుండా వాహనాలను జప్తు చేసి న్యాయస్థానాల ద్వారా కఠిన చర్యలకు ఉపక్రమించినప్పుడే అలాంటి అడ్డుకట్ట సాధ్యమవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ప్రమాదాలతో ఇంకెంతమంది ప్రాణాలు బలి కావాలి

విశాలాంధ్ర-బద్వేల్ : చిన్నపిల్లల నుండి పెద్ద వాళ్ల వరకు జంతువులతో సహా ప్రమాదాల గురై చనిపోతా ఉంటే అధికారులకు చీమకుట్టినట్టు బాధ ఉండక పోవడం దురదృష్టకరమని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ పడిగే వెంకటరమణ పేర్కొన్నాడు. గురువారం నాడు ఆయన విలేకరు లతో మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో రోజురోజుకు జనాభా పెరుగుతున్న దృశ్య అలాగే ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని వీటిని నివారించడంలో బైపాస్ రోడ్డు ఎంతో ముఖ్యమో ఆ విషయం పూర్తిగా విస్మరించడం ప్రజల్లో ఆందోళన రేకెత్తించిందని బైపాస్ రోడ్డు ఇదో వచ్చే అదో వచ్చా అని అధికారులు కాలం వెల్లదీస్తున్నారని బైపాస్ రోడ్డుకు నిర్దిష్ట పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోకపోతే బద్వేలలో అత్యధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. బళ్లారి నుండి కృష్ణపట్నం రేవుకు భారీ వెహికల్ బద్వేల్ సెంటర్ నుండి పోవడం వల్ల చిన్నపిల్లల నుండి పెద్దల వరకు జంతువులు తదితర అనేక ప్రాణాలు ప్రమాదాలు గురై చనిపోతున్నారని ఈ విషయంలో బద్వేల్ ప్రాంత ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలిసినప్పటికీ బైపాస్ రోడ్డుకు చర్యలు తీసుకోకపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తపరిచాడు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తాలూకా కోఆర్డినేటర్ ముండ్లపాటి పిచ్చయ్య, సిపిఎం సీనియర్ నాయకులు ఆకా చంద్రశేఖర్, పోరుమామిళ్ల పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు ప్రకాశం పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని నగరానికి చెందిన కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పడుచూరి వెంకటేశ్ ఆర్యవైశ్య ప్రముఖులు కొనియాడారు. గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా ఆర్యవైశ్య ప్రతినిధులతో పాటు పలువురు టీడీపీ నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పడుచూరి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం పొట్టిశ్రీరాములు ఘనతను గుర్తించి జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా జరిగేలా తగిన చర్యలు చేపట్టి ఆర్యవైశ్యుల మనో భావాలను గౌరవించాలని కోరారు. అలాగే కడప ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో ఆర్యవైశ్య సంఘాల నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు,బుధవరపు కృష్ణమూర్తి,మైలాపురం జగదీష్, మునగ గా శ్రీనివాస్, పెటేటి శ్రీనివాసులు, పోలేపల్లి నాగసుధాకర్, లెపూరి మహేష్, నారాయణ మహేష్, దారిశా శ్రీనివాసులు, గుడుగుంట్ల లక్ష్మయ్య, పెసల సత్యనారాయణ టీడీపీ నేతలు పుత్త నరసింహారెడ్డి, అమీర్ బాబు, సానుపు రెడ్డి శివకొండ రెడ్డి గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, రవి శంకర్ రెడ్డి, కొమ్మలపాటి సుబ్బరాయుడు, జల తోటి జయకర్, రెడ్డయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గుండాపురం గ్రామానికి చెందిన అబ్దుల్ (42) అనే యువకుడు గురువారం గ్రామ సమీపంలోని పంట పొలాల్లో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు ప్రతిరోజు నందిపల్లె గ్రామంలో చికెన్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అన్యోన్యంగా సాగే క్రమంలో మద్యానికి బానిసై మనస్పర్ధలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచా రం. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్ఐ విద్యాసాగర్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అమరజీవి అసలైన గాంధేయవాది: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: అమరజీవి పొట్టి శ్రీరాములు అసలైన సిసలైన గాంధీయవాది అని కాంగ్రెస్‌పార్టీ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి కొనియాడారు. వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం శ్రీరాములు 122వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యపాన నిషేదం కోసం హరిజనుల ఆలయ ప్రవేశం కోసం జైళ్ల సంరక్షణ కోసం జీవితాంతం పోరాడిన యోధుడు అని శ్లాఘించారు. తెలుగుభాష మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలన్న డిమాండ్‌తో ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ఆత్మబలిదానం చేసిన అమరజీవి అని కొనియాడారు. తొలి భాసా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం పాఠశాల నిర్వహణలో తెలుగుమాధ్యమాన్ని రద్దుచేయడం దురదృష్టకరమన్నారు. ఇది ఒక చారిత్రక తప్పిదమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో మద్యం ఏరులై ప్రవహిస్తుండటం శోచనీయమ న్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యపాన నిషేదాన్ని అమలు చేయాలని జగన్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, చెన్నకేశవ, ఉత్తన్న, శివ, వెంకటేసు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంధాలయంలో గురువారం అమరజీవి పొట్టిశ్రీరాములు 122వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పుట్టపర్తి సాహితీపీఠం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, మాజీ వైమానిక దళ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకట కొండ య్యలు ముఖ్య అతిధులుగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ 1901 సంవత్సరంలో జన్మించిన పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుకు వెళ్లారని అన్నారు. మహాత్మాగాంధి అనూనయుడిగా సత్యం, అహింసలు, హరిజనోద్ధరణకు పాటుపడ్డారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి అసువులు బాసి అమరజీవిగా ఖ్యాతి గడించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, రమణారెడ్డి, గిద్దలూరు శ్రీనివాసులు, రవిచంద్ర, ప్రభాకర్ రెడ్డి, విధ్యార్ధులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో వీధి కుక్కల పట్టివేతకు శ్రీకారం

విశాలాంధ్ర - రాజంపేట: మున్సిపాలిటీ పరిధిలో విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధి కుక్కల పట్టివేతకు మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, కమిషనర్ జనార్ధన్ రెడ్డి ఎట్టి కేలకు శ్రీకారం చుట్టారు. గత రెండు రోజుల క్రితం కుక్కల దాడిలో గాయపడి పలువురు ఆసుపత్రి పాలయ్యారు. ఇటువంటి తరుణంలో పత్రికల్లో కథనాలు రావడంతో మున్సిపల్ అధికారులు స్పందించారు. గురువారం తిరుపతి నందు గల అనిమల్ కేర్ ల్యాండ్ వారిని సంప్రదించి పట్టణంలో తిరుగుతున్న కుక్కలను పట్టి వేసే దిశగా చర్యలు తీసుకున్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు న్యామతుల్లా, డొంక సురేష్, నవీన్ కుమార్, సుబ్రహ్మణ్యం, ఖాజాముద్దీన్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిరాశాజనకంగా రాష్ట్ర బడ్జెట్: సీపీఐ

విశాలాంధ్ర-బద్వేల్ : గురువారం శాసనసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టిన 2023-24 వార్షిక సంవత్సరానికి 2,79,279 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపుల్లో నీటిపారుదల రంగం పారిశ్రామిక రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి 15% నిధులు కేటాయిస్తే తప్ప, ఇదివరకు ఖర్చు చేసిన నిధులకు అర్థం ఉండదని ఇటీవల సిపిఐ చేపట్టిన ప్రాజెక్టుల టూర్ ద్వారా అధ్యయనం చేసి ప్రభుత్వానికి స్పష్టమైన సూచన చేసినప్పటికీ ప్రభుత్వం పెడచెవిన పెట్టి కేవలం నాలుగు శాతం నిధులు కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ఈ కేటాయింపులతో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కాదు, పూర్తయిన ప్రాజెక్టుల కింద పంట కాలువల నిర్మాణం జరగదు అన్నారు. ఈ కేటాయింపులతో జిల్లాలో గాలేరు నగరి రెండో దశ, హంద్రీనీవా రెండో దశ, రాజోలి నిర్మాణం నిర్మాణం అటు ఉంచితే తెగిపోయిన అన్నమయ్య నిర్మాణం పూర్తయ్యేదన్నదన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ఇటీవల విశాఖలో జరిగిన అంతర్జాతీయ పెట్టుబడుల సమావేశంలో లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్లు ప్రకటించినప్పటికీ మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రస్తుత కేటాయింపులు భిన్నంగా ఉన్నాయన్నారు. పారిశ్రామిక రంగానికి కేటాయించిన 2602 కోట్లల్లో కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముందుకొచ్చిన జిందాల్ కు మౌలిక సదుపాయాల కింద 700 కోట్లు కేటాయిస్తామన్న హామీ ఎప్పుడు నెరవేరునున్నదన్నారు. నవరత్నాల పేరుతో నగదు బదిలీ పథకాన్ని తీసుకువచ్చి అభివృద్ధిని పూర్తిగా పక్కకు నెట్టి ప్రజలను బిక్షగాలుగా మార్చే ప్రయత్నం ఎక్కువ కాలం సాగదన్నారు. వ్యవసాయ రంగానికి నిధుల కేటాయింపు అంకెల గారడి తప్ప ఆచరణలో అప్పుల ఊబిలో కురుకుపోయిన రైతులను ఆదుకొనే ప్రయత్నం జరగలేదన్నారు. 3000 కోట్లతో ధరల స్థిరీకరణ ఏ మూలకు సరిపోతుందన్నారు, పెట్టుబడి భారం పెరిగిపోయి, చేతికొచ్చిన పంటలు గిట్టుబాటు ధరలు లేక నిలువునా నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పంటల కొనుగోలు, పంటల బీమా పెట్టుబడి రాయితీ పరిహారం వంటి వాటిపై ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందన్నారు.

హైకోర్ట్ సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి

తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి:బీజేపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 13వ తేది జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రొద్దు టూరు వైసీపీ నాయకులు యదేచ్ఛగా ఓట్లకు డబ్బులు పంపిణి చేస్తూ అక్రమాలకు పాల్పడ్డారని బీజేపీ జిల్లా అధ్యక్షులు యల్లారెడ్డి, ఉపాధ్యక్షులు గొర్రె శ్రీనివాసులు ఆరోపిస్తూ హైకోర్ట్ సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని వారు పేర్కొన్నారు. గురువారం గొర్రె శ్రీనివాసులు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సంధర్భంగా అధికార పార్టీ నాయకులు 6, 7వ తరగతి చదివిన వారిని సైతం పట్టభద్ర ఓటుగా ఎక్కించారు అని 10వ తరగతి చదివిన వారిని టీచర్ల ఓట్లుగా ఎక్కిం చారని అన్నారు. నిజమైన ఉపాధ్యాయ ఓటర్లను కొన్ని తొలగించారన్నారు. వాలంటీర్ల ద్వారా ఈ తతంగం అంతా జరిపించారని ఆరోపించారు. పట్టభద్రులు ఓటు వేసేందుకు క్యూలో ఉండగానే వారికి అధికార పార్టీ ఓటుకు రూ.వెయ్యి పంపిణి చేసిందన్నారు. ఇందుకు పోలీసులే సాక్ష్యం అన్నారు. ఎద్దుల వెంకటసుబ్బమ్మ హైస్కూల్ దగ్గరికి 108అంబులెన్స్ ద్వారా 2సార్లు నగదు తీసుకురావడం వైసీపీ నాయకులు ఆ నగదును తీసుకొని ఓటర్లకు పంపిణి చేయడం కళ్లారా చూశామని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో స్థానిక తహసీల్దార్‌కు విచారణ చేసి రిపోర్టు పంపమణి కలెక్టర్ ద్వారా ఆదేశాలు ఇచ్చారన్నారు. ఎన్నికలు జరిగే పోలింగ్ బూత్‌ల వద్ద ఉన్న ఎస్ఐలను విచారించానని, ఎన్నికలలో ఎక్కడా డబ్బులు పంపిణి చేయలేదని స్థానిక తహ సీల్దార్ నివేదిక పంపారన్నారు. తప్పుడు నివేదిక ఇచ్చిన తహసీల్దార్‌ను, తహసీ ల్దార్ వివరణ తీసుకున్న ఎస్ఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఎన్నికల అధికారికి, జాతీయ ఎన్నికల కమీషన్‌కు కోరడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిందని అన్నారు. భవిశ్యత్తులో ప్రజలు గుర్తుంచుకోవాలని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు సుబ్రమణ్యం, రాజుపాళెం మండల అధ్యక్షులు రామసుబ్బయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్సాఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి ఫరీఫ్ నేతృత్వంలో ఇన్సాఫ్ నాయకులతో కలిసి ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలపై మౌళిక వసతులు ఎలా ఉన్నాయని ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో త్రాగునీటి ట్యాంకు వద్ద డ్రైనేజీ పైప్‌లైన్ లీకులు ఎక్కవగా ఉన్నందున ఈ మురికి నీరు మంచి నీటిలో కలుషితమైన నీరు కలిసే అవకాశం ఉందని, ఈ నీరు త్రాగడం వల్ల కొత్త రోగాల బారిన పడే అవకాశం వుందని అన్నారు. ఆసుపత్రి ఆవరణంలో విద్యుత్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నీరు నిలిచి జమ్ము పెరిగి ఉందని, నెమ్ము ప్రదేశంలో విద్యుత్ ప్రవాహం జరిగితే ప్రాణాప్రాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఆక్సిజన్ గోడౌన్ వద్ద మురికి నీరు, తెగిన విద్యుత్ వైర్లు చాలా ప్రమాదకరంగా ఉన్నాయని, ఆసుపత్రిలో వార్డులలో పేషంట్లకు త్రాగునీరు అందించాలని, బాత్రుంలు శుభ్రంగా ఉండాలని, గర్భవతులకు ప్రసవ సమయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, త్రాగునీటి వసతులు లేవని ప్రభుత్వ ఆసుపత్రిలో పర్యవేక్షణ అలసత్వం, నిర్లక్ష్య ధోరణి విడనాడాలని వెంటనే వీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఆసుపత్రి పరిశీలన అనంతరం సూపరిండెంట్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందచేశారు. అందుకు సూపరిండెంట్ సానుకూలంగా స్పందించి పై సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తామని చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్సాఫ్ నాయకులు బాబాఫకృద్దీన్, బాష, మాబ్బాష, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

అమరజీవిని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఆర్యవైశ్య సభ వారి ఆధ్వర్యంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా అమ్మవారిశాల వద్ద నుంచి పొట్టి శ్రీరాములు చిత్ర పటంతో ఊరేగింపుగా మార్కెట్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్ళి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అధ్యక్షుడు సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా యలవలి హరి దొంతు వెంకట సుబ్బయ్య డివి సునీల్ మిట్టా సురేష్ ఎలిశెట్టి ప్రసాద్ దరిశా శ్రీనివాసులు కొప్పారపు రామకృష్ణ శంకురు రమణయ్య కోటా సంజీవ్ జొన్నలగడ్డ శ్రీరాములు పబ్బతి వేణు చిలంకురి మారుతి సీకాకోళ్ల గోపాల్ ఇమ్మిడిశెట్టి సతీష్ యాలనూరు శివ పెరురు రాము నాగేళ్ల శేషు అయ్యపుశెట్టి సురేంద్ర పాల్గొన్నారు.

నారా లోకేష్‌కు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర - కమలాపురం : తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం యాత్రలో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రకు తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి కడప జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ భాషాతో పాటు పలువురు కార్యకర్తలు నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కడప జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో మైనార్టీ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు పరిచయం కార్యక్రమం నిర్వహించారు.

మరపురాని మహనీయుడు పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర -రాజంపేట: మరుపురాని మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఆర్యవైశ్య సంఘం నాయకులు శరత్ బాబు, కౌన్సిలర్ సని శెట్టి నవీన్ కుమార్ అన్నారు. గురువారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ నేడు దేశంలోనే భాషా ప్రయోక్త రాష్ట్రాలుగా ఉన్నాయంటే దానికి మూల కారణం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం ఎన్నటికీ మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు భవిరిశెట్టి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



స్కీం వర్కర్స్‌పై నిర్బంధకాండ తగదు : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో కీలక పాత్ర పోషిస్తున్న స్కీం వర్కర్స్ పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధ, నిర్లక్ష్య వైఖరి తగదని రేపు విజయవాడలో మార్చి 17న తలపెట్టిన మహాధర్నా కార్యక్రమానికి అడుగున అడ్డంకులు సృష్టించడం, నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం, కడప తాలూకా ఎస్సై తాజు హుస్సేన్ దగ్గర్నుంచి నోటీసు అందుకున్న ఏఐటీయూసీ కడప జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. స్కీం కార్మికులైన ఆశ, మధ్యాహ్నం భోజనం, అంగన్వాడి కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకోవడం, పనిగంటలు అమలు చేయకుండా, కనీస వేతనాలు ఇవ్వకుండా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించకుండా, కార్మిక చట్టాలు అమలు చేయాలని అడగడమే నేరమునట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరించడం తగదన్నారు.

బడ్జెట్‌లో నీటిపారుదలకు, పారిశ్రామిక రంగానికి నిధులేవీ?

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : గురువారం శాసనసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టిన 2023-24 వార్షిక సంవత్సరానికి 2,79,279 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపుల్లో నీటిపారుదల రంగం పారిశ్రామిక రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి 15% నిధులు కేటాయిస్తే తప్ప, ఇదివరకు ఖర్చు చేసిన నిధులకు అర్థం ఉండదని ఇటీవల సిపిఐ చేపట్టిన ప్రాజెక్టుల టూర్ ద్వారా అధ్యయనం చేసి ప్రభుత్వానికి స్పష్టమైన సూచన చేసినప్పటికీ ప్రభుత్వం పెడచెవిన పెట్టి కేవలం నాలుగు శాతం నిధులు కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ఈ కేటాయిం పులతో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కాదు, పూర్తయిన ప్రాజెక్టుల కింద పంట కాలువల నిర్మాణం జరగదు అన్నారు. ఈ కేటాయింపులతో జిల్లాలో గాలేరు నగరి రెండో దశ, హంద్రీనీవా రెండో దశ, రాజోలి నిర్మాణం నిర్మాణం అటు ఉంచితే తెగిపోయిన అన్నమయ్య నిర్మాణం పూర్తయ్యేదన్నడన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ఇటీవల విశాఖలో జరిగిన అంతర్జాతీయ పెట్టుబడుల సమావేశంలో లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్లు ప్రకటించి నప్పటికీ మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రస్తుత కేటాయింపులు భిన్నంగా ఉన్నాయన్నారు. పారిశ్రామిక రంగానికి కేటాయించిన 2602 కోట్లల్లో కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముందుకొచ్చిన జిందాల్ కు మౌలిక సదుపాయాల కింద 700 కోట్లు కేటాయిస్తామన్న హామీ ఎప్పుడు నెరవేరనున్నదన్నారు. నవరత్నాల పేరుతో నగదు బదిలీ పథకాన్ని తీసుకువచ్చి అభివృద్ధిని పూర్తిగా పక్కకు నెట్టి ప్రజలను బిక్షగాళ్లుగా మార్చే ప్రయత్నం ఎక్కువ కాలం సాగదన్నారు. వ్యవసాయ రంగానికి నిధుల కేటాయింపు అంకెల గారడి తప్ప ఆచరణలో అప్పుల ఊబిలో కురుకు పోయిన రైతులను ఆదుకొనే ప్రయత్నం జరగలేదన్నారు. 3000 కోట్లతో ధరల స్థిరీకరణ ఏ మూలకు సరిపోతుందన్నారు, పెట్టుబడి భారం పెరిగిపోయి, చేతికొచ్చిన పంటలు గిట్టుబాటు ధరలు లేక నిలువునా నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పంటల కొనుగోలు, పంటల బీమా పెట్టుబడి రాయితీ పరిహారం వంటి వాటిపై ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందన్నారు.

లెక్చరర్‌కు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిస్టరీ అధ్యాపకులుగా పనిచేస్తున్న జాన్‌సాహెబ్‌కు గురువారం ఘన వీడ్కోలు లభించింది. ఈయన గత నాలుగేళ్లుగా ఇక్కడ లెక్చరర్‌గా పనిచేసి విద్యార్థుల ప్రశంసలు పొంది ఉన్నారు. తాజాగా నెల్లూరుకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు వీడ్కోలు సభ ఏర్పాటు చేసి భావోద్వేగానికి గురయ్యారు. ఆయన సేవలను స్ఫురణకు తెచ్చుకొని ఆనందభాష్పాలు రాల్చారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు అనివార్యమని గుర్తుచేశారు. అయితే కళాశాలలో జాన్ సాహెబ్ విద్యాబోధనలో సంబందిత విద్యార్థుల మనస్సులు దోచారని గుర్తుకు తెచ్చారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన మెరుగైన బోధన చేయడమే లక్ష్యంగా ప్రతి అధ్యాపకులు కృషి చేసినప్పుడే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. అనంతరం జాన్ సాహెబ్‌ను దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యత సాధించాలి

విశాలాంధ్ర-పులివెందుల: రాబోవు కాలంలో సాంకేతిక పరిజ్ఞానంలో మరింత నైపుణ్యత సాధించాలని జెఎన్‌టియు ప్రిన్సిపల్ వసుంధర పిలుపునిచ్చారు. స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో రెండోరోజు గురువారం టెక్‌ఫెస్ట్ 1క23 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రెండోరోజు ఎథికల్ హ్యాకింగ్, డేటా సైన్స్, మెర్న్ స్టాక్ వర్క్ షాప్ లను సిఎస్‌ఇ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వర్క్‌షాపునకు సుమారు 250 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. సి.ఎస్.ఇ డిపార్ట్మెంట్ హెచ్. ఓ.డి. డాక్టర్ ఎస్‌జె.సరిత, డాక్టరు జి.మురళిల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వర్క్‌షాపులను ఉద్దేశిస్తూ వసుంధర మాట్లాడుతూ రాబోయే సాంకేతికతలో బాగా నైపుణ్యాన్ని సంపాదించాలని తెలిపారు. డాక్టరు సరితా మాట్లాడుతూ ఈ వర్క్ షాపులను సిఎస్‌ఇ విద్యార్థులే నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టరు మురళీ మాట్లాడుతూ నూతన టెక్నాలజీలో జ్ఞానాన్ని పెంచుకోవడమే కాకుండా జ్ఞానాన్ని పంచడంలో కూడా జె.ఎన్టి.యు విద్యార్థులు ముందుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల సంబరాలు

విశాలాంధ్ర-తొండూరు: తొండూరులో ఏపీఎమ్ వెంకట నారాయణ ఆధ్వర్యంలో గురువారం డ్వాక్రా మహిళలు సంబరాలు జరుపుకున్నారు. మూడో విడత ఆసరా పథకం కింద రుణమాఫీ పత్రాలను అందజేయడంతో వారందరూ స్వీట్లు పంచుకున్నారు. ఒక్కో సభ్యురాలికి ఎంత మొత్తంలో రుణమాఫీ అయిందన్న అంశాన్ని ఏపీఎమ్ గడప గడపకు వెళ్లి వివరించారు. పసుపు కుంకుమ అందజేయడంతో పాటు మిఠాయి పంపిణీ చేశారు. ఇచ్చిన మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి జగన్‌కు వారు జేజేలు పలికారు. కార్యక్రమంలో సీసీలు, బిఏఏలు తదితరులు పాల్గొన్నారు..

అమరజీవికి నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని స్థానిక పూలంగళ్ల వద్ద అమరజీవి పొట్టిశ్రీరాముల విగ్రహం వద్ద ఆర్యవైశ్యులు ఆవోపా ఆధ్వర్యంలో గురువారం నివాళులు అర్పించారు. అమరజీవి జయంతిని పురస్కరించుకుని వారు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్నేహితఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

పుష్పాభాయి పవార్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కమలాపురం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో మేథమేటిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న పుష్పాభాయి పవార్‌కు అనంతపురం జేఎన్‌టీయు వారు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎల్.హరికృష్ణ, పులివెందుల జేఎన్‌టీయు ప్రొఫెసర్ అండ్ హెడ్ ఎం.సూర్యనారాయణరెడ్డిల మార్గదర్శకత్వంలో ఆమె హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ అనాలసిస్ ఆఫ్ ఎంహెచ్‌డీ కన్వెక్టివ్ ఫ్లో ఆఫ్ ఎ న్యానీ ఫ్లూయిడ్ విత్ రేడియోషన్ అండ్ కెమికల్ రియాక్షన్ అనే అంశంపై పరిశోధన చేశారు.

20న రైతాంగ సమస్యలపై ఢిల్లీలో ఆందోళన

విశాలాంధ్ర-కడప రూరల్ : ఢిల్లీలో రైతాంగ సమస్యల పైన సంవత్సరం పైగా రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న ఢిల్లీలో పార్లమెంటు సమీపంలో ఉన్న జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య తెలిపారు. వియన్‌పల్లెలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, రైతుల మోటర్లకు విద్యుత్తు మీటర్లు వద్దని, సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని, రైతన్నలకు సంబంధించిన అన్ని రకాల రుణాలను మాఫీ చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, రైతులకు మద్దతు ధర ప్రకటించి ధరల స్తిరికిరణ నిధిని ఏర్పాటు చేయాలని, రైతాంగ ఉద్యమం సందర్భంగా మరణించిన రైతులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని మొదలగు డిమాండ్ల సాధనకు డిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవి సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి, మనోహర్ బాబు పలువురు రైతులు వెళుతున్నారని చెప్పారు.

యువజన క్రాంతి సదస్సుకు హాజరైన బండి సుమంత్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా ఎంపికైన జిల్లా అధ్యక్షులకు వైజాగ్‌లో రెండు రోజుల శిక్షణ, సదస్సులు నిర్వహించారు. జిల్లా నుంచి యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా ఎంపికైన బండి సుమంత్ రెండు రోజుల సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల రాజకీయ అనుభవంతో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా విజయం సాధించడం సంతోషాన్నిచ్చిందని జిల్లా నాయకుల సహకారంతో ముందుకు వెళతానన్నారు. కొత్తగా ఎంపికైన జిల్లా అధ్యక్షులకు రెండు రోజుల శిక్షణా సదస్సులో పాల్గొనడం నూతన ఉత్తేజాన్ని కల్పించిందని రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఏపీ ఇన్‌ఛార్జి సీనియర్ నాయకులు మేయప్పన్, కృష్ణఫర్ సూచనలు, సలహాలతో పాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రామారావు ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ విభాగం యువజన కాంగ్రెస్‌ను శక్తివంచన లేకుండా కృషి చేసి తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తానన్నారు. రెండు రోజుల సదస్సులో యువజన కాంగ్రెస్ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు పలువురు నాయకులు చేసిన అభివృద్ధిని నూతన ఉత్తేజాన్ని వివరించారని ఈ సదస్సుకు పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

అమరజీవి త్యాగం మరువలేనిది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుషుడు పొట్టి శ్రీరాములని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.ఆంజనేయ ప్రసాద్ అన్నారు. విశ్వవిద్యాలయం లో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.తొలుత వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.ఆంజనేయ ప్రసాద్ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది అని కొనియాడారు. ఆ మహనీయుని ప్రాణ త్యాగం తెలుగుజాతి పురోభివృద్ధికి ఆదర్శం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ పవన్ కుమార్ రెడ్డి, ఈవెంట్ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ పీఓలు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

డ్రోన్ ద్వారా రీ సర్వే

విశాలాంధ్ర-లింగాల: రైతుల భూములను డ్రోన్ ద్వారా రీ సర్వే చేయడం జరుగు తుందని తహశీల్దార్ శేషారెడ్డి పేర్కొన్నారు. లింగాల మండలం కోమన్నూతల గ్రామంలో గురువారం డ్రోన్ ద్వారా రీ సర్వే ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూరీసర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి భూవివాదాలు నెలకొంటున్నాయ, పొలం గట్ల వద్ద సమస్యలు రావడం మనం చూస్తూనే ఉన్నామన్నారు. డ్రోన్ రీసర్వే ద్వారా రైతుల భూ సరిహద్దులను గుర్తించి సరిహద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిరోజు సుమారు రెండువేల ఎకరాల వరకు డ్రోన్‌ద్వారా రీసర్వే చేస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేంద్ర, సర్వేయర్ నాయక్, వీఆర్వో మార్క్, రైతులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

విశాలాంధ్ర-లింగాల: మండలంలోని ఇంటిఓబయ్యగారిపల్లె వీఆర్యే కాటమయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తహశీల్దార్ శేషారెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఇంటి ఓబయ్య పల్లె గ్రామం వెళ్లి కాటమయ్య భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వారు కాటమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కాటమయ్య అంత్యక్రియలకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేంద్ర, వీఆర్‌వో రఫీ ఉన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి :డీపీఓ

విశాలాంధ్ర-వల్లూరు : సచివాలయ సిబ్బంది ప్రజ లకు మెరుగైన సేవలం దించాలని డిస్టిక్ పంచాయ తీ ఆఫీసర్ డి.ప్రభాకర్ రెడ్డి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. వల్లూరు లోని సచివాలయాన్ని గురువారం డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వల్లూరు చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీ లించారు. హరిత రాయబారులకు తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలనను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ/వార్డ్ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రామ్మూర్తి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రతకు నిలయంగా వేంపల్లె: అప్

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో అపరిశుభ్రతకు నిలయంగా మారిందని ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు రహంతుల్లా, దాదాపీర్‌లు వ్యాఖ్యానిం చారు. ఈ సందర్భంగా వారు వేంపల్లె పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రాంతాలల్లో పారిశుధ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గత కొంతకాలంగా వేంపల్లెలో డ్రైనేజీ కాల్వల్లో చెత్తాచెదారం పేరుకుపోయిందన్నారు. దీంతో దోమలతో పాటు మరోవైపు కుక్కల బెడద కూడా ఎక్కువగా ఉందన్నారు. దీని వల్ల చిన్నారులు, పెద్దలు, వృద్దులు జ్వరాల బారిన పడి మూలుగుతున్నారని వారు వాపోయారు. దీనికంతటికి అపరిశుభ్రతే ప్రధాన కారణమన్నారు. ఒక్కసారి పంచాయతీ అధికారులు వేంపల్లె లో పర్యటిస్తే పరిస్థితి వారికి అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా వేంపల్లె పంచా యతీ పరిధిలోని పటిష్టమైన పారిశుధ్య చర్యలు చేపట్టి పరిశుభ్ర వాతావరణం నెలకొనేలా చూడాలని వారు జిల్లా అధికారులను ఈ సందర్భంగా కోరారు.

అమరజీవిని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆత్మ బలిదానం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ను ఆదర్శంగా తీసుకోవాలరి ఆహారవిజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్ఎస్ బేగ్ అన్నారు. స్థానిక ఫుడ్‌టెక్నాలజీ కళాశాల లో గురువారం అమరజీవి 122వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్ఎస్ బేగ్ మాట్లాడుతూ మద్యపాన నిషేదం కోసం హరిజనుల ఆలయ ప్రవేశం కోసం జైళ్ల సంరక్షణ కోసం జీవితాంతం పోరాడిన పోరాటయోధుడని కొనియాడారు. తెలుగుభాష మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలన్న డిమాండ్‌తో ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ఆత్మత్యాగం చేసిన అమరజీవి మనందరికీ సూర్తిదాయకమన్నారు. అమరజీవి త్యాగం, ఆయన సంగ్రహ జీవిత చరిత్రను విద్యార్థులకు విశదీకరించారు. కార్యక్రమంలో ఆఫీసర్ ఇన్‌చార్జి డాక్టరు పి జయమ్మ, అధ్యాపకులు డాక్టర్ ఏడుకొండలు, అరుణ, నివేదిత, కె రాజేష్, డాక్టర్ కె రాజశేఖర్, పాల్గొన్నారు.

బడ్జెట్‌లో సంక్షేమానికే పెద్దపీట

విశాలాంధ్ర-కడప వైవీయూ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో ఎక్కువగా వైద్య, ఆరోగ్యంలతో పాటు ఎక్కువ సంక్షేమ పథకాలకు వ్యవసాయం రంగాలకు అధిక ప్రాధాన్యత కేటాయించడం మంచి పరిణామమని ఆర్థికశాఖ విశ్లేషకులు డాక్టర్ రమేష్ పిచ్చాయ్ అన్నారు. అయినప్పటికీ నిరుద్యోగులకు ఒకరకంగా ఇది నిరాశ పరిచినట్లే చెప్పవచ్చునన్నారు. నూతన ఉద్యోగ నియామకాలు మీద బడ్జెట్‌లో ప్రస్తావన లేక పోవడం బాధాకరమన్నారు. రోజుకు పెరుగుతున్న మానవ వనరుల దృష్టిలో పెట్టుకొని సంబంధించిన ఉద్యోగ నియామకాలు జరిగితే మానవ వనరులు సుస్థిరంగా అభివృద్ధి చెందుతాయన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

10మంది విద్యార్థులు గైర్హాజరు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రం లోని స్థానిక ఆంధ్రప్రదేష్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి, ద్వితీయ సంవత్సరం ఇంటర్‌మీడియట్‌లో విద్యార్థులు మొత్తం 203మంది ఉండగా 193మంది హాజరైనారు. 10మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ఆంధ్రప్రదేష్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. పరీక్ష కేంద్రం వద్ద 144సెక్షన్ అమల్లో ఉండటంతో బ్రహ్మంగారి మఠం ఎస్ఐ విద్యాసాగర్ గట్టి బందోబస్తు ఏర్పాటుచేసి ప్రశాంతంగా పరీక్షలు ప్రారంభించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రం వద్ద కాపీలకు చోటు ఇవ్వకుండా బందోబస్తును ఏర్పాటుచేశారు. ప్రిన్సిపాల్ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్‌మీడియట్ చదువుతున్న విద్యార్థులు మొత్తం 203 మంది, ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల, కస్తూరి బాయి, గురుకులాల్లో విద్యార్థులు పరీక్షలకు హాజరౌతున్నారు.

ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి

విశాలాంధ్ర-కడప క్రైం : సమాజం కోసం జన్మించిన వారిలో పొట్టి శ్రీరాములు అగ్రగణ్యుడు అని జిలా ఎస్పీ అన్బురాజన్ కొనియాడారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాముల జయంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఎంతగానో కృషి చేసారన్నారు. పొట్టి శ్రీరాములు మరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) తుషార్ డూడి ఐ.పి.ఎస్, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణా రావు, ఏ.ఆర్ డి.ఎస్.పి రమణయ్య, డి.పి.ఓ ఏ.ఓ ఎన్. జ్యోతి, ఆర్.ఐ లు వీరేష్, సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ లు, డి.పి.ఓ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బుగ్గన బడ్జెట్‌తో అభివృద్ధి సాధ్యం కాదు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : బుగ్గన ప్రవేశ పెట్టిన 2023 -24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ వల్ల రాష్ట్ర అభివృద్ధి ఏమాత్రం జరగదని, కేవలం సంక్షేమానికి మాత్రమే కొద్దిగా ప్రాధాన్య తను ఇచ్చారని కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు అన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి ఈ బడ్జెట్లో ఒరిగిందేమీ లేదన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం 20 వేల కోట్లు కేటాయించి ఉంటే జగన్మో హన్ రెడ్డి చిత్తశుద్ధి బయటపడి ఉండేది అన్నారు. పోలవరానికి పూర్తిస్థాయి నిధులు కేటాయించకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. కడప బెంగళూరు రైలు మార్గానికి కనీసం రాష్ట్ర వాటా కింద కనీసం పదివేల కోట్లు అయినా కేటాయించి ఉండాల్సిందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి జరగకుం డా కేవలం సంక్షేమంపై దృష్టి పెట్టడం శోచనీయమన్నారు. నిరు ద్యోగులు నిరుద్యోగులుగానే మిగిలి పోతారు అన్నారు. ఇప్పటికైనా కడప జిల్లా పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎంని కోరారు.

డైరీ ఆవిష్కరించిన కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో నగరపాలక కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ చేతుల మీదుగా గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల ఫెడరేషన్ డైరీ 2023, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షులు హీరామియా, కడప నగర జనరల్ సెక్రటరీ హేమ సుందర్ రాజు, సంయుక్త కార్యదర్శి సురేష్, ఫెడరేషన్ సభ్యులు నజీర్, శ్రీను, అమావాస్య తరుణ్, వసంత కుమారి, శ్రీవాణి, శివశంకర్, నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

11వ పోలీస్ బెటాలియన్‌లో పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర-సిద్దవటం : పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా బెటాలియన్లో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 11 వ బెటాలియన్ కమాండెంట్ ఎస్.శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి పొట్టిశ్రీరాములు అని కొనియాడారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ, అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అన్నారు. ఈ కార్యాక్రమంలో అసిస్టెంట్ కమాం డెంట్లు పి.ఎన్.డి. ప్రసాద్, కె. వెంకట రెడ్డి, ఆర్ఐ, ఆర్ఎస్ఐ, ఏఆర్ఎస్ఐలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పింఛన్ చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని కోగటం గ్రామంలో గత సంవత్సరాలుగా ఒంటరి మహిళ పెన్షన్స్ నిలిపివేశారు. వీరికి న్యాయం కోసం మాజీ శాసనసభ్యుడు జి.వీర శివారెడ్డి కుమారుడు జి. అనిల్ కుమార్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో గురువారం హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం అర్హత కలిగిన ఒంటరి మహిళ పింఛన్ సంబంధిత చెక్కుల గ్రామ సచివాలయం వద్ద డిసీస్ బ్యాంకు మాజీ చైర్మన్ జి. అనిల్ కుమార్ రెడ్డితో పాటు పంచాయతీ కార్యదర్శి, గాంగేయుడు వీఆర్‌ఓ, సర్పంచ్ ఆధ్వర్యంలో ఆ ఒంటరి మహిళకు చెక్కు అందజేశారు. లబ్ధి పొందిన ఒంటరి మహిళ మాజీ శాసనసభ్యులు జి.వీర శివారెడ్డి తనయుడు మాజీడిసిసి బ్యాంక్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు 123 వ జయంతి వేడుకలు



విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని పొట్టి శ్రీరాములు వీధిలో ఉన్న రామాలయం నందు ఘనంగా పొట్టి శ్రీరాములు123 వ జయంతి వేడుకలు జరిగాయి. కడప జిల్లా అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కడప జిల్లా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి సభ్యులైన రెడ్డి సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దళితులకు ఆలయ ప్రవేశం కొరకు నాలుగు సంవత్సరాలు అహర్నిశలు పోరాడి దళితులకు సాంఘిక న్యాయం చేకూర్చిన సమతావాది అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధనకోసం 58 రోజుల నిరాహారదీక్షతో ప్రాణత్యాగం చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించి పెట్టిన అన్ని అర్హతలు గల పొట్టి శ్రీరాములు వెంటనే భారతరత్న అవార్డును ప్రకటించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులైన కామిశెట్టి వెంకట రమణయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నగర కోఆపరేటివ్ సభ్యుడు అంబటి సురేష్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బచ్చు సుబ్రమణ్యం, వాసవిక్లబ్ కార్యదర్శి చంద్రశేఖర్, ఆర్యవైశ్య సభ్యులు, వాసవి మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అన్నమయ్య జిల్లా





బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన డీఎస్‌డబ్ల్యుఓ

విశాలాంధ్ర - రామాపురం : నీలకంఠరావుపేట సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని డిఎస్‌డబ్ల్యుఓ జాకీర్ హుస్సేన్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థినిలకు పరీక్షల అవగాహన కల్పించారు. పరీక్షలు రాసేటప్పుడు భయపడకుండా టయానికి వెళ్లి హాల్ టికెట్లతో ఆయన హాజరు కావాలన్నారు. విద్యార్థినిలతో మెనూప్రకారం భోజనాల అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ అనుపమ హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పీలేరు: పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు పీలేరు నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలం పరిధిలోని సాయిరాం డాబా సమీపంలో పిడుగు పడటంతో జహంగీర్ సాహెబ్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆయనతోపాటు మరో నలుగురికి స్వల్ప గాయాలు అయినట్లు వారు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కలికిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

ధనుష్‌కు మెరుగైన వైద్యం అందించాలి

విశాలాంధ్ర -రాజంపేట: పిచ్చికుక్క దాడిలో తీవ్రంగా గాయపడి గత రెండు రోజుల నుండి తిరుపతి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ధనుష్ కు మెరుగైన వైద్యం అందించాలని రాజంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ సుమియా వైద్యులను కోరారు. గురువారం తిరుపతి ఆసుపత్రికి వెళ్లి ధనుష్ ను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులతో ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధనుష్ కు అన్ని విధాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. వీరి వెంట వైఎస్ఆర్‌సిపి నాయకులు అబ్దుల్ మునాఫ్ పాల్గొన్నారు.

అమరజీవికి ఘన నివాళులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్షలు చేపట్టి సాధించిన అమరజీవి పొట్టి శ్రీరాములుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు తదితరులు పొట్టిశ్రీరాములు కాంస్య విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.కిసాన్ మోర్చా హార్టీకల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు వాక్చర్ల సుబ్బారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జయప్రకాష్ నారాయణ వర్మ, జర్నలిస్టు మలిశెట్టి బాలాజీ,ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్, ప్రదీప్ కుమార్, వెంకటసుబ్బయ్య, శేషయ్య నవీన్ కుమార్, చక్రవర్తి, తదితరులు అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి,చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలి



విశాలాంధ్ర - రామాపురం : ఓటర్ కార్డుకు ఆధార్ కార్డు అనుచంధనం చేయాలని తహశీల్దర్ వైఎస్ సత్యనందం అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం సాయంత్రం వీఆర్వోలు బిఎల్ఓ లకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని బిఎల్వోలు ఓటర్ కార్డుకు ఆధార్ అనుచందానం చేయాలని అన్నారు. ఇప్పటివరకు మొత్తం ఓట్లు 25.636 ఉండగా 21.790 వరకు ఓటర్ కార్డు కు ఆధార్ కార్డు అనుచందనం చేయాలని ఆయన వారికి సూచించారు. పై అధికారుల నుంచి ఒత్తిడి ఎక్కువగా ఉందని ఆయా గ్రామాలకు సంబంధించిన బిఎల్వోలు విఆర్వోలు త్వరగా చేయాలని ఆయన అన్నారు.

నాణ్యమైన ఎరువులతోనే అధిక దిగుబడి

విశాలాంధ్ర -రామసముద్రం: నాణ్యమైన ఎరువులతోనే రైతులకు పంటలు అధిక దిగుబడి వస్తుందని ఫినోలెక్స్ కంపెనీ అగ్రనామిస్ట్ శ్రీనివాసులు తెలిపారు గురువారం మండలంలోని ఆర్ నడుంపల్లి పంచాయతీ ఎగువ నల్లప్పగారి పల్లెలో రైతులకు ఎరువుల వాడకంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని డ్రిప్ ఇరిగేషన్ అలాగే డ్రిప్ ఎరువులు అధికంగా వాడకంలో ఉన్నాయని తెలిపారు ఏ పంటలకు ఎంత మోతాదులో ఎరువులు వాడాలో రైతులు పూర్తిగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు రసాయనిక ఎరువుల వాడకంలోనూ వేప నూనె వాడాలని సూచించారు కార్యక్రమంలో ఏరియా మేనేజర్ జ్యోతి నాయుడు మన్యం రెడ్డి ఫినోలెక్స్ ప్రతినిధి నరసింహులు రైతులుతదితరులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో సుజనశ్రీకి రాష్ట్రస్థాయి గుర్తింపు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరుకు చెందిన బండి సృజనశ్రీకి ఒలంపియాడ్ లో రాష్ట్రస్థాయి ర్యాంక్ లభించింది. పీలేరు ప్రజాశక్తి డివిజన్ ఇంచార్జ్ గా పనిచేస్తున్న బండి రామచంద్ర రెండవ కుమార్తె చిత్తూరు జిల్లా, బైరెడ్డిపల్లి మండలం, కమనపల్లి ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. 2022 సంవత్సరానికి మంగళగిరిలోని ఏపీ ఏఎంటి నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో తాను రాష్ట్ర స్థాయి 7వ ర్యాంకు సాధించింది. దీంతో గుంటూరు, ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలోని అబ్దుల్ కలాం ఆడిటోరియంలో బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఏపిఏఎంటి ప్రెసిడెంట్ శ్రీనాథ్ చేతులు మీదుగా సుజనశ్రీ ప్రశంసాపత్రం అందుకుంది.

ఆకట్టుకుంటున్న మహాభారత నాటకం

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని స్థానిక చినప్పరెడ్డి మిషన్ వద్ద ఏర్పాటు చేసిన మహాభారత నాటకం గ్రామస్థులను ఆకట్టుకుంటోంది. 18 రోజులపాటు 'మహాభారతాన్ని' 18 పర్వాలుగా ప్రదర్శిస్తున్నారు. ఇప్పటి వరకు 15 రోజుల పాటూ ఉదయం హరికథ,రాత్రి పూట వీధి నాటకాలు ప్రదర్శిస్తూ ప్రజలకు కనువిందు చేస్తున్నారు. ఇంతటి ఉత్సాహంతో నిర్విరామంగా సాగిస్తూ అద్భుత ఘట్టాలను కళ్ళకు కట్టినట్లు కనువిందు చేస్తున్న మహాభారతం నాటకానికి ప్రజలు నీరాజనం పడుతున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి రోజుకు వందల సంఖ్యలో హాజరై ఈ ఉత్సవాలను వేడుకగా నిర్వహించుకుంటూ గ్రామీణ కళలకు బ్రహ్మరథం పడుతున్నారు. మహాభారత ఉత్సవాల్లో కీలక ఘట్టమైన అగ్ని గుండం, ఆలయ ప్రవేశం,బకాసుర బండి కుంభాలను తీసుకురావడం వంటి ఘట్టాలను ప్రదర్శిస్తూ రక్తి కట్టిస్తున్నారని పలువురు ప్రశంస్తున్నారు. ఆదివారంతో మహాభారతం నాటకం అగ్నిగుండం ప్రవేశంతో ముగింపుకు చేసురుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

శ్రీ చైతన్య స్కూల్లో ఫ్యామిలీ గ్లోరీ

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్ లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం ఘనంగా ఫ్యామిలీ గ్లోరీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఫ్యామిలీ యొక్క గొప్పతనం, పూర్వకాలంలో ఎక్కువగా అన్ని ఉమ్మడి కుటుంబాలే ఉండేవి. అందువలన ప్రతి ఒక్కరు కూడా తల్లిదండ్రుల పట్ల ప్రేమాభిమానాలతో ఉండే వాళ్ళు. ఇప్పుడు అన్ని చిన్న కుటుంబాలు ఉన్నాయి కాబట్టి విలువలు అనేటివి తగ్గిపోతు న్నాయి. పెద్ద కుటుంబాలను ప్రోత్సహించాలని, తల్లిదండ్రుల పట్ల ప్రేమాభిమానాలతో ఉండాలని, పెద్దల పట్ల గౌరవంతో ఉండాలని శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం రమణయ్య, ప్రిన్సిపల్ ఆకేపాటీ సుధాకర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పిల్లల తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పిల్లలందరికీ మంచి విలువలు నేర్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కోఆర్డినేటర్ కుటుంబరావు, వైస్ ప్రిన్సిపల్ అనూష, అకాడమిక్ డీన్ వెంకట సుబ్బయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్చార్జి కస్తూరి, ఉపాధ్యాయులు చందన, మధుప్రియ, శ్వేత పాల్గొన్నారు.

ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని పొట్టి శ్రీరాములు విగ్రహంకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 123వ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయు డు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషా ప్రయోక్త రాష్ట్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అన్నారు. నేడు దేశంలోనే భాషా ప్రయోక్త రాష్ట్రాలుగా ఉన్నాయంటే దానికి మూల కారణం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం ఎన్నటికీ మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ కార్యదర్శి మాకం రవి, పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సూర్యచంద్ర, పట్టణ కార్యదర్శి పి రమణ, టీ హరిప్రసాద్, పెంచలయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర-రామాపురం : మండల కేంద్ర పరిధి లోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ద్వితీయ శ్రేణి పరీక్ష గురువారం ప్రశాంతంగా జరిగింది. ఈరోజు జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పబ్లిక్ పరీక్షలో 240 మంది గాను 223 మంది పరీక్ష లు హాజరు కాగ 17 మంది పరీక్ష గైర్హాజర్ అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చీఫ్ శ్యామలాదేవి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 3 గంటల పాటు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అమే తెలిపారు. ఈ పరీక్ష కేంద్రానికి మోడల్ స్కూల్. ఏపీ గురుకుల. కస్తూర్బా బాలికలు. లక్కిరెడ్డిపల్లె జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు ఈ సెంటర్లో పరీక్షలు రాస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రంలోని ఎంకేఆర్ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ శైలజలు తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో సుండుపల్లి ఎంకేఆర్ కళాశాలతో పాటు ఎంఎన్ఆర్ కళాశాల విద్యార్థులు కలిపి 273 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా వారిలో 259 మంది మంది హాజరై పరీక్షలు రాశారని మిగిలిన వారు గైరహాజరైనట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. పరీక్షల చీఫ్ శాంతయ్య డిపార్ట్మెంటల్ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సిట్టింగ్ స్క్వాడ్ తో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు నిర్వహించి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించినట్లు అధికారులు తెలియ జేశారు. సుండుపల్లి ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో గురువారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పా టుకు కృషి చేసి, ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన తెలుగుజాతి ఆత్మ గౌరవ ప్రతీక, అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. భావిభారత పౌరులంతా పొట్టి శ్రీరాములు యొక్క త్యాగఫలా న్ని మర్చిపోలేరని కొనియాడారు. ఈ కార్యక్రమం లో పాల్ రవికుమార్, డాక్టర్లు హేమ శైలజ ,సరస్వతి, పద్మావతి ,శాస్త్రి, వరలక్ష్మి, కృష్ణ సుధా, అమరావతి, చైతన్య జ్యోతి, నర్సింగ్ సూపర్డెంట్ నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయులను విస్మరించిన బడ్జెట్: సీపీఐ

విశాలాంధ్ర- మదనపల్లి: 2023-2024 కు సంబంధించిన రాష్ట్ర బడ్జెట్ కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించిందని అభివృద్ధి నిల్ - అప్పులు లాగా బడ్జెట్ ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి పెంపుదలకు, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి,ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించిన ధనం ఏమాత్రం లేదన్నారు. పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు చూపించకుండా నిరుద్యోగులను ఈ బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు .పాత నవరత్నాలు కథకాలు తప్ప కొత్త పథకాలు లేవన్నారు. మూడు లక్షల మందికి అమ్మవడి పథకానికి కోత పెట్టారని,విద్యా దీవెన,వసతి పెరిగిన ధరలకు ప్రభుత్వం ఇస్తున్న దానికి ఏ మాత్రం పొంతనలేదన్నారు. గ్రామీణ, పట్టణాభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించడంలో వైఫల్యం చెందారన్నారు. రాష్ట్రంలో అప్పులు పెరిగిన కారణంగా ప్రజలపై భారాలు మోపారన్నారు. రాజదాని అమరావతి నిర్మాణానికి నిధులు కేటాయించలేదని,కార్మికుల కనీస వేతనాలకు ఉద్యోగుల సీపీఎస్ రద్దు ప్రకటన, ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలకు సంబంధించిన విషయాలపై ప్రకటన చేయకుండా రాష్ట్ర ప్రజలను, కార్మిక ఉద్యోగ ఉపాధ్యాయులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించారని ప్రజలు,కార్మికులు వ్యతిరేకించారని కోరారు.

ఆక్సా మసీదు ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర-పీలేరు: మసీదు నిర్మాణ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఆక్సా మసీద్ మత పెద్దల ఆధ్వర్యంలో సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా పీలేరు పంచాయతీ సర్పంచ్ హబీబ్ బాషా ద్వారా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి కి విన్నవించాలని తెలిపారు. అలాగే ముస్లిమ్స్ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ముస్లింలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని విధాల చేయూత ఇస్తున్నదని తద్వారా ఆక్సా మసీదు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రత్యేకంగా హామీ ఇవ్వడంతో మంత్రి, ఎంపీపీలేరు ఎమ్మెల్యే లకు ముస్లిం సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలతో పాటు పీలేరు సర్పంచ్ హబీబ్ బాషాకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.

గుండలేశ్వర స్వామి విగ్రహప్రతిష్ట

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని స్థానిక తిమ్మయ పాలెం గ్రామంలో ఈ నెల 16 వ తేది గురువారం నుండి 18 వ తేదీ శనివారము వరకు వెంకట సుబ్రమణ్యం శర్మ వెంకట శేఖర్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ గుండాలేశ్వర స్వామి నవగ్రహ శిఖర యంత్ర కుంభాభిషేక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతున్నాయనీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ పెద్దలు తెలియజేశారు. ప్రతి రోజూ అన్నదాన కార్యక్రమం భక్తులను అలరించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఏఎస్ డబ్ల్యూ ఓ రఘురామయ్య

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని రఘురామయ్య పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లిలోని ఎస్సీ బాలుర బాలికల వసతి గృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు ఉదయము సాయంత్ర వేళల్లో స్టడీలు నిర్వహించి మంచి ఫలితాల కోసం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందించిన మెటీరియల్ సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాల కోసం కృషి చేయాలి అన్నారు. ఎస్సీ వసతి గృహాల్లో చదివి విద్యార్థులు మంచి ఆఫీసర్లు అయ్యారని కష్టపడి చదివి త్రిబుల్ ఐటీ సీటు సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ లు శ్రీనివాసులు రమేష్ బాబు లక్ష్మీకాంతమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ను రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి అంకెల గారడీతో మాయ చేశారని, అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు అవాస్తవాలు వెల్లడించారని అసెంబ్లీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఇప్పటికే అప్పుల మయం అయిపోయిందని, అప్పులను కూడా ఆదాయంగా చూపించిన గొప్ప వ్యక్తి వీరేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకు జీతం చెల్లించలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదన్నారు. ఇటువంటి పరిస్థితిలో కూడా 2 లక్షల79 వేల 124 కోట్ల తో రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. రాయలసీమలో ముఖ్యంగా గాలేరి నగరి కానీ అన్నమయ్య డ్యాము కానీ పెంచడం గాని ఉక్కు పరిశ్రమకు సంబంధించి గాని ఈ బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపు జరపకపోవడం చాలా దుర్మార్గమన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ప్రతి బడ్జెట్లోనూ కూడా ఏవో అంకెలు తారుమారు చేసి బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. ప్రజలు ఎవరికి కూడా అర్థం కాని పరిస్థితి ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదెల శ్రీనివాసులు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి సుభద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్, పట్టణ కార్యదర్శి పి రమణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సూర్యచంద్ర, సీనియర్ నాయకులు టి హరిప్రసాద్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర వ్యాపితంగా అంగన్వాడీ, ఆశా,మిడ్డేమీల్స్, స్కూల్ స్వీపర్స్,ఇతర స్కీం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 17వ తేదీన ఏఐటీయూసీ తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమంలో స్కీం కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నర్సింహులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సందర్భంగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం కన్నా 1000 రూపాయలు అదనంగా వేతనాలు ఇస్తామన్నా హామీని నేటికీ అమలు చేయడంలేదని ఆరోపించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26వేలు ఇవ్వాలని,గ్రాడ్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు చాలా తక్కువగా ఉన్నాయని పెంచాలని డిమాండ్ చేశారు ,ఆన్ లైన్ యాపులు, ఫేస్ యాప్ తో సమస్యలు వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.అనేక సంవత్సరాలలుగా సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచుతూ జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన పథకం వర్కర్లకు మెనూ చార్జీలు పెంచాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారుప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు అతి తక్కువ వేతనాలతో పనులు చేయించుకుంటున్నారని, దాదాపు 9 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని, యూనిఫాం ఇవ్వాలని కోరారు. శుక్రవారం విజయవాడలో జరిగే మహ ధర్నా కు స్కీం కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

సంపూర్ణపశు దాణాతో పశువులలో సమతుల్యతను కాపాడాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వేసవికాలంలో సంపూర్ణ పశుదాన (టిఎంఆర్)తో పశువులలో సమతుల్యతను కాపాడుకోవా లని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి రైతులను కోరారు. గురువారం మండలంలో పశుదాన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వేసవిలో సంపూర్ణ పశుదాణా(టిఎంఆర్)తో పశువులలో శక్తి పెరుగుతుందన్నారు. సహాయ సంచాలకులు సురేష్ రాజు మాట్లాడుతూ వేసవిలో పాల దిగుబడి తగ్గకుండా సంపూర్ణ దాణా దోహదపడుతుందన్నారు. పశువులకు మేత కొరత రాకుండా అదగమిస్తుందన్నారు. అనంతరాజు పేట, మార్కెట్ యార్డు, వెంకటరెడ్డిపల్లి, కె.ఆర్ కండ్రిక, శెట్టిగుంట ఐదు రైతు భరోసా కేంద్రాలలో ఐదు టన్నులకు మించి దింపడం జరిగిందన్నారు. రైతులు పెద్ద ఎత్తున వచ్చి తీసుకుపోవడం జరిగిందన్నారు. డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ పశుదాణా (టిఎంఆర్) కావలసిన రైతులు సమీప రైతు భరోసా కేంద్రాలలో ఎహెచ్ఎ లను సంప్రదించాలన్నారు.కెజి కి రూ.6.50 చొప్పున ఆన్లైన్ ద్వారా చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచి పెంచలమ్మ, ఎంపిటిసి లు బండారు మల్లికార్జున, పందేటి జనార్దన్ రాజు, పశు వైద్యాధికారులు డాక్టర్ ప్రతాప్, డాక్టర్ నాగశిరీష, ఏహెచ్ఏ హరిచరణ్, బ్రహ్మణి, రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర-నందలూరు :: పదవ తరగతి విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి కోరారు. గురువారం నాగిరెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు పుల్లయ్య తనయుడు వరప్రసాద్ ఆధ్వర్యంలో పరీక్ష విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు టీవీలకు, ఫోన్లకు దూరంగా ఉంటూ బాగా చదివి పరీక్షల్లో రాణించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, కాజా హుస్సేన్, చాన్ భాష, చంద్రకాంత్, స్వర్ణలత, గౌరీ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి కబ్జాలపై ఉండే శ్రద్ధ అభివృద్ధిపై లేదు

విశాలాంధ్ర -సుండుపల్లె : ఎమ్మెల్యేకి ఇసుక, భూకబ్జాలపై ఉండే శ్రద్ధ అభివృద్ధిపై లేదని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు విమర్శించారు. మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు జగదీశ్వర్ స్వామి ఆధ్వర్యంలో విలేకరుల సమా వేశాన్ని నిర్వహించారు. సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా రాజంపేట శాసనసభ్యులుగా మేడా మల్లికార్జున్ రెడ్డి అధికారంలో ఉన్న రాజంపేట నియోజకవర్గంతో పాటు మండలాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఏర్పాటు విషయంలో శాసన సభ్యులు మేడా మల్లికార్జున్ రెడ్డి విఫలమయ్యారని అలాగే రాజంపేట నియోజకవర్గం హార్టికల్చర్ హబ్ చేయాలని ఈ ప్రాంతంలో ఎక్కువగా మామిడి రైతులు ఉండడంతో మామిడి ప్రాసెసింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేయాలని గతంలో ఎన్నోసార్లు చెప్పినా ఫలితం లేదన్నారు. జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డిలు అగ్రికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలికానీ సీఎం సొంత ప్రాంతమైన పులివెందులలో పెట్టుకోవడం దుర్మార్గమన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లేక గల్ఫ్ దేశాలకు వలస పోతున్నారని గుర్తు చేశారు. ఇక నియోజకవర్గ రైతుల విషయానికొస్తే సాగునీటి ప్రాజెక్టులు పించా, అన్నమయ్య, కొట్టుకుపోవడానికి అధికార పార్టీ నాయకులే కారణమని అన్నారు మూడు రోజుల క్రితం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా కలుషితమయ్యాయని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులు ఉద్యోగుల పక్షాన మాట్లాడే వారు కూడా ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే ఉదాహరణగా చెప్పుకొచ్చారు. అలాగే నిన్న జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో రాష్ట్ర అభివృద్ధిని పక్కన పెట్టి తిట్టుకునేందుకే అసెంబ్లీ అన్నట్టు తిట్టుకోవటం రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని బాధ్యతను మరిచి వ్యవహరి స్తున్న తీరును గుర్తు చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో నైనా గాలేరు-నగిరి, హంద్రీనీవా, ఊసే లేకపోవడం గమనార్హం అలాగే ఝరికోన ప్రాజెక్టు సాగునీటి కాలువలు, రోళ్ల మడుగు మంచినీటి పథకం ద్వారా మండలానికి శాశ్వత మంచినీటి కొరతను తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ స్వామి, మండల ప్రధాన కార్యదర్శులు రాచరాయుడు, వెంకటరమణ నాయుడు, బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ ఫోన్లో..బాల్యం బందీ.!

- పిల్లలకు వ్యసనంగా మారిన.. సెల్ ఫోన్లు
- ముమ్మాటికి దీనికి తల్లిదండ్రులే ప్రధాన కారణం
- ఆట బొమ్మలకు బదులుగా సెల్ ఫోన్లు ఇస్తున్న వైనం
- వినికిడి శక్తిపై ప్రభావం చూపుతుందంటున్న వైద్యులు

విశాలాంధ్ర -రాజంపేట: తల్లి పాల కోసం ఏడవాల్సిన చిన్నారులు సెల్ ఫోన్ ను దూరం చేయగానే తట్టుకోలేక ఏడుస్తున్నారు.చందమామ రావే.. జాబిల్లి రావే.. కొండెక్కి రావే..గోగు పూలు తేవే..అంటూ గతంలో ఆకాశం వైపు చేయి చూపుతూ చిన్నారులకు గోరుముద్దలు తినిపించేవారు.అమ్మ లాలన..ప్రేమ అక్కడి నుంచే మరుపురాని అనుబంధంగా మారుతుంది.కానీ, నేడు ఆ పరిస్థితులు పూర్తి భిన్నంగా మారిపోయాయి. నేటి ఆధునిక యుగంలో పిల్లలంతా టెక్నాలజీతోనే స్నేహం చేస్తున్నారు.తల్లి గర్భంలో నుండి బయటకు రాగానే చిన్నారి చేతిలో సెల్ఫోన్ పెడుతున్నారు.పైగా మావాడు సెల్ ఫోన్ లేకపోతే అన్నం ముట్టుకోవడం లేదంటూ గర్వంగా చెబుతున్నారు.బాల్యం నుంచే చిన్నారులు సెల్ ఫోన్ కు బందీ అవుతున్నారు.

రాజంపేట పట్టణ కేంద్రంలో ఉన్న చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు అడిగిన వెంటనే సెల్ ఫోన్ ఇవ్వడం ఒక అలవాటుగా చేసేశారు. అమ్మ సంక లో ఉన్న చంటి పిల్లాడు చేతిలో కూడా సెల్ఫోన్ ఉండడంతో ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పుట్టినప్పటినుంచి అమ్మ సాంగత్యంలో మాటలు,నాన్న చేయి పట్టుకుని అడుగులు వేయడం నేర్చుకునే చిన్నారులు, ఇప్పుడు తల్లిదండ్రులకు కాకుండా సెల్ ఫోన్ కు దగ్గరవుతున్నారు. చిన్నారులు ఏడిస్తే వారు ఏది ఇస్తే.! ఏడుపు మానేస్తారో అదే ఇస్తున్నారు. అదేంటో అందరికీ తెలిసిందే.. సెల్ ఫోన్! పైగా మా అబ్బాయి ఫోన్ ఆఫ్ చేసి ఆన్ చేస్తాడు.. ఆటలు ఆడతాడు.. మాకు కూడా చేతకాదు.. ఎన్ని తెలివితేటలో అంటూ తల్లిదండ్రులు తమ పిల్లల గురించి చెబుతూ మురిసిపోతున్నారు.సోషల్ మీడియాలో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో..దుష్ఫలితాలు అంతకుమించి ఉన్నాయన్నది వాస్తవం.ఇప్పటికే అనేక సంస్థలు వెల్లడించిన విషయం తెలిసిందే.అయితే ఈ మధ్య మాల ఉచ్చులో బాల్యం బంది అవుతున్నది.ఇదే పెద్ద ప్రమాదం అంటూ నిపుణులు హెచ్చరిస్తున్నారు. రెండేళ్ల లోపు చిన్నారులు సైతం సెల్ ఫోన్ లకు అలవాటు పడడం వలన మాటలు ఆలస్యానికి కారణాలుగా వీటిని నిర్ధారించారు. పుట్టినప్పటినుంచి రెండేళ్ల లోపల ప్రతి చిన్నారి లోను ఒక నిమిషానికి ఏడు వేల న్యూరాన్ లు ఒకదానికొకటి సంబంధం ఏర్పరచుకున్నాయి.ఇది ఏర్పరచుకున్న సమయంలో అవి మెదడులో వినికిడి శక్తికి, మాట్లాడడానికి అవసరమైన వాటిని అభివృద్ధి చేస్తాయి. ఈ రెండేళ్ల లోపే అవి పెరిగే క్రమంలో చిన్నారులు చూస్తున్న దానిని గ్రహించాలనే ప్రయత్నం చేస్తాడు. ఈ క్రమంలోనే ఫోన్ ఇస్తే ఫోన్ లో వినబడే మాటలు వింటుంటాడు. కానీ పెదాల కదలికలను గుర్తించలేడు. దీంతో వినికిడి శక్తి మామూలుగానే ఉంటుంది.కానీ దానిని మాటలుగా మార్చే ప్రక్రియ ఎదగదు.

వినికిడి శక్తిపై ప్రభావం: జంతువుల నుంచి మనుషులను వేరు చేస్తుంది కేవలం మాటే! అదే మాటనే భాషగా మార్చుకొని మానవుడు ఎంతో ఎత్తుకు ఎదిగాడు.ఈ మాటకు ప్రధాన కారణం వినికిడి శక్తి. ఈ వినికిడి శక్తి అనేది చిన్నారుల్లో రెండేళ్లలోపే పూర్తిస్థాయిలో ఏర్పడుతుంది.ఈ రెండేళ్లలో దీని ద్వారానే మాట వస్తుంది.అనేక లోపాల కారణంగా చిన్నారుల్లో వినికిడి శక్తి కోల్పోతున్నారు. కానీ అన్ని ఉండి వినికిడి శక్తి అక్రమంగా ఉండి మా అబ్బాయికి రెండేళ్లు వచ్చినా మాటలు రావడం లేదంటూ.. వైద్యుల వద్దకు ఇటీవల కాలంలో పదుల సంఖ్యలో తల్లిదండ్రులు వస్తున్నారు.వారిని అన్ని రకాలుగా పరీక్షించిన వైద్యులు ఏ లోపం లేదని, వినికిడి శక్తి వంద శాతం సక్రమంగా ఉందని చెప్పిన వారుకూడా మాటలు ఎందుకు రావడం లేదు అనే దానికి కారణాలు వెతుకుతున్నారు.ఇది ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మందికి ఈ ఎన్ టి వైద్యుల వద్దకు వచ్చిన సమస్య. దీంతో పరిశోధించిన శాస్త్రవేత్తలు నిర్ధారించిన విషయం ఒక్కటే అదే స్మార్ట్ టచ్ ఫోన్.

మెదడుపై ప్రభావం: చిన్నారులు సాధారణంగా పది గంటలు మెలకువగా ఉంటారు. అందులో భోజనానికి, స్నానానికి మూడు గంటలు పోయిన గ్రహణ శక్తి ఉండే సమయం ఏడు గంటలు.. ఈ ఏడు గంటల్లో రెండు గంటలు టచ్ ఫోన్ ఇచ్చినా సాధారణంగా ఆడియో ప్రభావం కన్నా వీడియో ప్రభావం మెదడుపై ఎక్కువగా ఉంటుంది.కాబట్టి ఆ ఏడు గంటలకు కూడా దీని ప్రభావమే ఉండి చిన్నారి కొత్త విషయాన్ని మాట్లాడడానికి ప్రయత్నించడు. అదే మాటలు ఆలస్యంగా రావడానికి కారణం అవుతుంది.

గుర్తించడం ఎలా: చిన్నారులు టచ్ ఫోన్ కు బానిస అయ్యాడని గుర్తించాలి.దీనికి ఒక్కటే మార్గం చిన్నారులు నుంచి సెల్ ఫోన్ తీసుకోగానే అసాధారణ ప్రవర్తనకు దిగుతాడు.మామూలుగా పిల్లలు ఏడుస్తారు..కానీ ఈ లక్షణాలు ఉన్నవారు తల గోడకేసి కొట్టడం,చేతితో బలంగా గోడను కొట్టడం వంటి అసాధారణ ప్రవర్తనకు వెళతారు.కారణం వీడియో చూపే ప్రభావం వీటిని గుర్తిస్తే వెంటనే అప్రమత్తం కావాలి.

ఇలా అధిగమించవచ్చు: మార్పు అనేది తల్లిదండ్రుల నుంచే మొదలు కావాలి. మొబైల్ పై నియంత్రణ అనేది వారి నుంచే ప్రారంభమవ్వాలి. మొబైల్ ఫోన్ వాడడం తగ్గించాలి. అవసరం ఉంటే తప్ప ఇతర వ్యక్తులతో మాట్లాడవద్దు.అప్పుడే తల్లిదండ్రులను చూసి పిల్లలు తమ వాడకం తగ్గించుకుంటారు. అలాగే ప్రతి ఇంట్లోనూ మొబైల్ ఫ్రీ జోన్ ఏర్పాటు చేసుకోవాలి.ఉదాహరణకు బెడ్ రూమ్,డైనింగ్ ప్లేస్ లో ఫోన్ వాడకుండా ఉండాలి. అక్కడ తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాడవద్దు. ప్రతిరోజు కొద్ది సమయం స్క్రీన్ లేని టైం గా డిక్లేర్ చేసుకోవాలి.ఇది ప్రతి ఇంట్లోనూ జరగాలి.వీటి ద్వారా పిల్లలు మెల్లమెల్లగా మొబైల్ ఫోన్ చూడడం మానేస్తారు.

పదవ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లి పట్టణం లో యూత్ క్లబ్ కరాటే నిర్వాహకులు డాక్టర్ ఏ.ఆర్. సురేష్ ఆధ్వర్యంలో 2023వ సంవత్సరం మార్చి నెలలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేయాలన్న ముఖ్య ఉద్దేశంతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లి మున్సిపల్ చైర్పర్సన్ మనోజ రెడ్డి పాల్గొన్నారు. మొదటగా పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.తదనంతరం మదనపల్లి మున్సిపల్ చైర్పర్సన్ మనోజ రెడ్డి మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు రాస్తున్న ప్రతి ఒక్క విద్యార్థికి శుభాభినందనలు తెలిపారు. పట్టణంలో హోప్ మున్సిపల్ పాటశాల పిల్లలు పదో తరగతి పరీక్షలు బాగా రాసి పట్టణ మొదటి ర్యాంకు, రెండవ ర్యాంకులు తీసుకురావాలని విద్యార్థులకు సూచిం చారు. ఈ సందర్భంగా హోప్ మున్సిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థి డాక్టరు ఏ ఆర్ సురేష్ కరాటే మాట్లాడుతూ చదివే రోజుల్లో తాను అనుభవిం చిన కష్టం పేద విద్యార్థులు ఎదుర్కోకూడదని, పదవ తరగతి విద్యార్థు లందరూ ఇష్టపడి బాగా చదివి ఉన్నత మార్కులు సాధించి ఇటు తల్లిదండ్రులకు అటు చదువుతున్న స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా వితరణ చేసిన విద్య దాత ను మున్సిపల్ చైర్మన్ మనోజ్ రెడ్డి,హోప్ మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం ఎం. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, డాక్టరు ఏ. ఆర్.సురేష్ (కరాటే) ను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు సురేష్, మోహన్, వసంత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు వస్తే సిఎం సహా అందరికీ గేట్ పాస్ రెడి..

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ : జనసేన పార్టీ 10 వ ఆవిర్భావ సభకు వచ్చిన స్పందన చూసి వైసిపి వారికి వణుకు మొదలైందని, మాకు గేటు పాసులు ఇవ్వడం కాదు సిఎం సహా అందరిని ఇంట్లో కుర్చోబెట్టడానికి ప్రజలే మీకు గెటుపాస్ రెడి చేశారని జనసేన పార్టీ దక్షిణ రాయల కోస్తా పార్లమెంటరీ సమన్వయ కర్త డాక్టర్ మైఫోర్స్ మహేష్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గురువారం జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ గుడ్డివాడు, క్యారెక్టర్ లెస్, క్యాబరే డ్యాన్స్ వేసుకునే అమరనాథ్, జబర్దస్త్ రోజా, ఆంబోతూ అంబటి, పేర్ని నాని లాంటి వారు నోరు పారేసు కోవడం మానుకోవాలని హెచ్చరిం చారు. జనసేన నిర్వహించిన మచిలీపట్నం సభకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలి రావడం శుభపరినామం అన్నారు. సిఎం సభలకు జనాన్ని తోలుకు వచ్చి వారిని కుర్చోబెట్టడానికి వైసిపి నాయకులు నానా తంటలు పడితే జనసేన పార్టీ సభకు వచ్చిన జనం ఎంతో క్రమ శిక్షణగా వున్నారని అన్నారు. సాక్షిలో రాసిన రాతలపై మండిపడ్డారు. అంబులెన్స్ లకు దారి ఇవ్వలేదని, జనం లేరనే తప్పుడు కథలను తప్ప పట్టారు. విజయవాడ ఆటో నగర్ నుండి మచిలీపట్నం వరకు జన నీరాజనాన్ని చూసి ఉలికిపాటుకు గురై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పొత్తుల విషయాన్ని పవన్ కళ్యాణ్, చంద్రబాబునాయుడు చూసుకుంటారని అంతవరకూ టిడిపి వారు అనవసర, అసత్య ప్రచారాలు మానుకుని పొత్తులకు సహకారించాలని సూచించారు. 20, 30 సీట్లు అంటూ అనవసర ప్రచారం వద్దని హితవు పలికారు. పవన్ కళ్యాణ్ సూచనలతో జనసేన పార్టీ బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు మల్లిక, శోభ పాల్గొన్నారు.

అధికార పార్టీకి ఒకలా.. ప్రతిపక్షాలకు మరోలా.. ఇదేనా ప్రజాస్వామ్యం అంటే..?

టీడీపీ రాజంపేట ఎంపీ అభ్యర్థి గంటా నరహరి

విశాలాంధ్ర -రాజంపేట: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ను అతిక్రమిస్తూ ఒకపక్క అధికార వైసీపీ నేతలు ఇష్టానుసారం వ్యవహరిస్తుంటే, మరోపక్క అధికారులు వారికి వత్తాసు పలకడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నట్టుగా ఉందని రాజంపేట పార్లమెంట్ నియోజక వర్గం అభ్యర్థి గంటా నరహరి అన్నారు. అధికార పక్షానికి ఒకలా, ప్రతిపక్షానికి మరోలా రూల్స్ ఉంటాయా అని ప్రశ్నించారు. వీటన్నింటిపై అన్నమయ్య జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తూ మెమరాండం సమర్పించారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ నేతలు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసేలా వ్యవహరిస్తున్న అధికార పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని నరహరి వ్యాఖ్యానించారు.ఆయన వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, రాజంపేట టీడీపీ ఇంచార్జీ భత్యాల చెంగల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఝరికోన ప్రాజెక్టు కాల్వలు పూర్తయ్యేనా...?

సాగునీటి కోసం రైతులఎదురుచూపులు

విశాలాంధ్ర-సుండుపల్లి : కరువు ప్రాంతమైన మండల రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో బాహుదా నది పరీవాహక ప్రాంతం ఎగువ భాగమైన ఝరికోన ప్రాజెక్టు నిర్మాణం జరిగి సుమారు పది సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ సాగు నీటి కాలువల నిర్మాణానికి నోచుకోని ప్రాజెక్టు ఏదైనా రాష్ట్రంలో ఉందంటే అది ఝరికోన ప్రాజెక్టు అని చెప్పొచ్చు. ప్రాజెక్టు పూర్తి అయినప్పటి నుంచి పది సంవత్సరాల్లో పూర్తిస్థాయిలో నిండి మొరవ రావడం ఒక్కసారి మాత్రమే దీంతో ఆ ప్రాజెక్టు దిగువ భాగాన ఉన్న ఆయకట్టు దారులు ఎంతో సంతోషపడ్డారు. ఇక తమ పొలాలు బీళ్ళు పెట్టవలసిన అవసరం లేదని కలలు కన్నారు. అయితే వాళ్ళు కన్న కలలు కలగానే మిగిలిపోయాయి. కాలువలు ఊసే లేకపోవడంతో వాళ్ల పొలాలు బీళ్లుగానె మిగిలిపోయాయి. ఈ ప్రాజెక్టు కాలువలు పూర్తయితే సుమారు పదివేల ఎకరాలు సాగవుతుంది. గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఝరికోన ప్రాజెక్టు నిండు కుండలా మారింది అయితే ఇప్పటికైనా నీటి కాలువల పనులకు మోక్షం ఎప్పుడొస్తుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. కరువంటే టక్కున గుర్తుకొచ్చే ప్రాంతం ఏదైనా ఉందంటే రాయలసీమ అందులో బాగా వెనుకబడిన ప్రాంతం సుండుపల్లి అని చెప్పొచ్చు రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలం చిత్తూరు జిల్లాలోని కెవిపల్లి మండలాలకు తాగునీరు సుండుపల్లె మండల రైతులకు సాగునీరు తాగునీరందించే లక్ష్యంగా నిర్మించిందే ఝరికోన ప్రాజెక్టు అని ప్రాజెక్టు 0.75 టిఎంసిల నీటి సామర్థ్యం తో ఈ ప్రాజెక్టును 2006 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి, దివంగత నేత రాజశేఖరరెడ్డి ప్రారంభించారు 2010 నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యింది జరుగుతున్న ప్రాజెక్టు కట్టి పది సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటికీ ఈ ప్రాజెక్టు సాగునీటి కాల్వలు లేక ఆయకట్ట రైతులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడటం లేదు సుండుపల్లి మండలం సంబేపల్లి మండలాలకు కలిపి పది వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యంతో తొలుత ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు అదేవిధంగా ఎత్తిపోతల పథకం ద్వారా రాయచోటి పట్టణానికి త్రాగునీరు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రభుత్వ విప్ రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రతిపాదనలు పంపడంతో వెంటనే మంజూరు కావడం జరిగింది. ఇదిలావుంటే రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి గత తొమ్మిది సంవత్సరాలుగా హామీలకే పరిమితం కావడం గమనార్హం.

కాలువల నిర్మాణం ఎప్పుడో ...?

అప్పటి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు మొదలైన ఆయన మరణం తర్వాత ఈ ప్రాజెక్టును పట్టించుకున్నవారు లేరన్న విమర్శలు ఉన్నాయి. 2009 లో ముఖ్యమంత్రి అయినా రోశయ్య కాలువ నిర్మాణం పనుల సర్వే కోసం పదిహేడు కోట్ల విడుదల చేశారు అప్పట్లో సర్వే పనులు కూడా పూర్తిచేశారు. అయితే కాలువల వ్యయం పెరగడంతో ఇప్పటికీ కాలువల పనులు మొదలు కాలేదు. రోశయ్య అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోగానే ఝరికోన ప్రాజెక్టు నిర్దేశిత లక్ష్యం పూర్తిగా మారిపోయింది. కాలువలు ఊసే లేకుండా ఈ ప్రాజెక్టు నుంచి పీలేరు నియోజకవర్గానికి సాగునీళ్లు పేరుతో తీసు కెళ్లిపోయారు. దీంతో ఝరికోన ప్రాజెక్టు పైన రైతులు ఆశలు వదులుకున్నారు. అయితే 2014 ఎన్నికలకు ముందు ఈ ప్రాజెక్టు నుంచి సుండుపల్లె మండలానికి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అయితే కరవుతో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినా ఈ ప్రాజెక్టు గురించి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు ఐదు సంవత్సరాలు గడిచిపోయి ఈ ప్రాజెక్టు నుంచి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణం జరిగితే సుండుపల్లి మండలంలోని రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. మండలంలో చాలాగ్రామాలలోని చెరువులకు నీళ్లు ఇవ్వడంతో పాటు తాగునీటి పథకాలను ఏర్పాటు చేసుకోవచ్చు తమ ప్రాంతానికి కాల్వల ద్వారా నీటిని అందించాలని సుండుపల్లి మండల రైతులు ప్రజలు కోరు కుంటున్నారు.

మృత్యువు జంక్షన్.. వైజంక్షన్.!

- స్వీయనియంత్రణే ప్రత్యామ్నాయం
- బోయినపల్లి జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు
- మితిమీరిన వేగం. నిర్లక్ష్యం..
- తల్లిదండ్రులకు గర్భకోశాన్ని మిగిల్చుతున్న ప్రమాదాలు
- సత్ఫలితాలివ్వని పోలీసుల చర్యలు
- తీవ్ర ఆందోళన కలిగిస్తున్న ప్రమాదాలు

విశాలాంధ్ర -రాజంపేట: జీవితమంటే లెక్క లేదు.. ప్రాణాలంటే భయం లేదు. ఏమవుతుంది లేనన్న నిర్లక్ష్యం.. చట్టాలపై చిన్న చూపు.. వెరసి ఒళ్ళు తెలియని వేగం.. ఫలితం ప్రాణాలు గాలిలో కలిసిపోవడం! భద్రతా ప్రమాణాలు పాటించాలన్న స్పృహ ఉండదు.. మన వేగం ప్రాణాంతకరం కాకూడదన్న ఆలోచన ఉండదు. ఎన్నో విజయాలను సొంతం చేసుకుని పూలదండలతో అభినందనలు అందుకోవలసిన వయసులో ఫోటోలకు దండలు పడుతున్నాయి. క్షేమంగా ఇంటికి రావాల్సిన వారు స్మశానానికి పయనమవుతున్నారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే రాజంపేట మండల కేంద్రంలోని బోయినపల్లి బైపాస్ జాతీయ రహదారిలో ఉన్నటువంటి వై జంక్షన్ అని చెప్పడంలో సందేహం లేదు. రెండు రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి దుర్మరణం పాలయ్యారు. గతంలో కూడా ఈ రహదారిపై అత్యధికంగా యువకులే మృత్యువాత పడ్డారు. ఈ జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. సువిశాలమైన ఈ రహదారి రోడ్డు ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. అతివేగం.. మద్యం మత్తు.. నిద్రమేమి.. నిర్లక్ష్యం తదితర కారణాలతో జిల్లాలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఎందరో ప్రాణాలు కోల్పోతూ గర్భశోకాన్ని మిగులుస్తోంది. జిల్లాలో రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదం జరుగుతూనే ఉంది. ఫలితంగా అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.మరికొందరు విగత జీవులై పోతున్నారు. జిల్లాలో జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాల్లో స్వయం కృతంతో కొందరు, ఇతరుల నిర్లక్ష్యం, అతివేగం,నిద్రమత్తు వంటి కారణాలతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఖరీదైన వాహనాలు రై..రై మంటూ దూసుకెళుతూ.. చివరికి అది ప్రాణాలు మింగేసి గర్భశోకం మిగిలిస్తోంది. ఆరు గంటలు ప్రయాణం చేయాల్సిన దూరాన్ని కేవలం నాలుగు గంటల్లోనే చేరితే వచ్చే లాభం ఏమిటి! మద్యం మత్తులో ఒళ్ళు తెలియని వేగంతో జరిగే అనర్థానికి ఎవరు బాధ్యులు! వేగం ఎక్కడ అవసరం, ఎక్కడ అనవసరం అని విచక్షణ ఉండాలి. ప్రాణం తీసే వేగం, చూసేవారి నరాలు తెగిపోయే వేగం ఎన్నటికీ ప్రమాదకరమే. వేగం.. వెన్నంటి ఉండే శత్రువు.. ఇంకా చెప్పాలంటే వెంటాడే మృత్యువు. వేగం పెరిగిన కొద్దీ మృత్యువుకి దగ్గరవుతున్నట్లే, పగలైనా, రాత్రయినా ఎప్పుడు ప్రాణాంతకమే. వాహనం నడిపే వారికి, వాహనంలో ఉన్నవారికి, ప్రాణ సంకటమే. వాహనం నడిపేవాడు ఒక్కడు అజాగ్రత్తగా ఉంటే ఎన్నో ప్రాణాలకు మృత్యువు పొంచి ఉన్నట్టే. మరెందరికో గర్భశోకం గుమ్మం దాకా వచ్చినట్టే.వాహన వేగానికి మద్యం మత్తు తోడైనా, నిద్రలేమి జత కలిసినా, నిర్లక్ష్యం పేరుకుపోయినా.. మృత్యు తిష్ట వేసినట్లే! జాతీయ రహదారులపై ప్రతిరోజు ఎక్కడో ఒకచోట జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తోంది. ఉమ్మడి జిల్లాలో గువ్వల చెరువు ఘాట్, నందలూరు, ఊటుకూరు, బాకరాపేట, కడప తిరుపతి జాతీయ రహదారిపై ఇటీవల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

స్వీయ నియంత్రణే ప్రత్యామ్నాయం: రోడ్డు ప్రమాదాలు తగ్గాలన్నా.. మరణాల రేటు కుదించాలన్నా వేగా నియంత్రించుకోవడం మినహా మరో ప్రత్యామ్నయం లేదు. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్న.. వాహనదారుడు స్వీయ నియంత్రణ అవసరం.ఇది ఒకరు చెబితే వచ్చేది కాదు. ప్రాణాలతో చలగాటం ఎప్పటికీ ప్రమాదకరమే.దుర్ఘటన జరిగిపోయిన తర్వాత బాధపడితే లాభం లేదు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత గుర్తుంచుకోవాలి.ఒక చిన్న తప్పు పెను ప్రమాదానికి దారితీస్తుంది.

మృతుల్లో యువకులే ఎక్కువ: జిల్లాలో రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు.ఈ సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే వస్తోంది. ఇందుకు ప్రధాన కారణం మితిమీరిన వేగం అని చెబుతున్నారు. అయితే రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో సగం మంది యువకులే ఉండడం గమనార్హం.వీరి మరణాలు తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుచుతోంది.

సత్ఫలితాలివ్వని పోలీసుల చర్యలు: జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రవాణా శాఖ, పోలీసులు చేపడుతున్న చర్యలు సత్ఫలి తాలు ఇవ్వడం లేదని ప్రజల నుండి బహిరంగంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. లైసెన్స్, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై, త్రిబుల్ రైడింగ్, రికార్డులు లేని వాహనదారులపై ఫైన్లు వేస్తున్నారే తప్ప ప్రమాదం జరిగే ప్రాంతాలలో రక్షణ చర్యలు చేపట్టడం లేదనే అపవాదును మూట కట్టుకున్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో బారికేడ్లు ఏర్పాటు చేస్తే కొంతవరకైనా ప్రమాదాలు తగ్గుతాయని ప్రజల నుండి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.